


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం 12 ఫిబ్రవరి 2025 4 పేజీలు

# స్థానిక ఎన్నికలపై యువత దృష్టి



## - గ్రామాల్లో ప్రశ్నించే గొంతుగా యువత!

**సూర్య రాజంపేట**

స్థానిక సంస్థల ఎన్నికలు (లోకల్ బాడీ ఎలక్షన్స్) సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామ యువత ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది. గ్రామాల్లో సమస్యలపై ప్రశ్నించే గొంతుకలుగా మారిన యువకులు, రాజకీయ నాయకులుగా, ప్రజా ప్రతినిధులుగా మారాలని ఆకాంక్షిస్తున్నారు. రాజంపేట మండలంలో యువత చొరవ రాజంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో యువత

(మిగతా 2లో)

### ఎన్నికల నియమావళికి

# అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

## - సొంత నిర్ణయాలు తగవని ఆర్.ఓలు, ఏ.ఆర్.ఓలకు కలెక్టర్ హితవు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను ఎలక్షన్ కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ సొంత నిర్ణయాలను అమలు చేయకూడదని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఆర్మూర్ శివారులోని చేపూర్ వద్ద గల క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాలలో ఆర్.ఓలు, ఏ.ఆర్.ఓలకు పంచాయతీ ఎన్నికల మొదటి దశ నిర్వహణ తీరుతెన్నులపై అవగాహన కల్పించేందుకు మంగళవారం శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చట్టబద్ధతతో కూడిన ఎన్నికల విధులను ఎంతో జాగరూకతతో నిర్వర్తించాల్సి ఉంటుందని, నియమ, నిబంధనల గురించి స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే పొరపాట్లకు ఆస్కారం లేకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించగల్గుతారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని శిక్షణ తరగతుల్లో సూచించే అంశాలను శ్రద్ధగా విని (మిగతా 2లో)



### వైరస్ ప్రభావంతో చికెన్ కోనేందుకు

# భయపడుతున్న ప్రజలు

**సూర్య - మోపాల్**

నిజామాబాద్ జిల్లా మోపాల్ మండల్ కులస్పూర్ గ్రామములో ఒకే రోజు 120 కోళ్లు మరణించిన పట్ల గ్రామస్తులు ఆందోళనకు గురి అవుతున్నారు. కోళ్లకు వైరస్ ఎచ్, వై, ఎన్, 1 సోకినట్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్న పశు సంవర్ధక శాఖ.వైరస్ ప్రభావంతో చికెన్ కొనడసానికి భయపడుతున్న ప్రజలు. చికెన్ తింటే వైరస్ బారిన పడి ప్రాణాలు పోతాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు గుర్తించని వైరస్, జాతి కోళ్లకు సోకుతుండ డడంతో కోళ్ల పారం యజమానులు కూఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏ మహమ్మారి సోకిందో కూడ తెలియదు. కోళ్లు వందలు వందలు చనిపోతున్నాయి .వైరస్ ఎచ్, వై, ఎన్, 1వైరస్ సోకినట్లు



అనుమానాలు. చని పోయిన కోడి షాంపుల్స్ సేకరించి హైదరాబాద్ కు పంపినట్లు సమాచారం. మృత్యు వాత పడకుండా చాలా చోట్ల కోళ్లకు టీకాలు వేయిస్తున్నారు. జిల్లాలో చాలా ప్రాంతాలలో జనం, చికెన్ (మిగతా 2లో)

# క్రమ శిక్షణను నేర్పే ఘనత ఆర్ఎస్ఎస్ దే

## - త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

**సూర్య రెంజల్**

ఒక శక్తిగా మారాలంటే క్రమశిక్షణను నేర్పే ఘనత కేవలం ఆర్ఎస్ఎస్ దే అని త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి అన్నారు. మంగళవారం రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామంలో గల ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు కేశవ్ బలరామ్ హెడ్గేవార్ పూర్వికుల (మిగతా 2లో)



# బాల్కొండ సీ.హెచ్.సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



## - బాలికల మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ లో వసతుల పరిశీలన

**సూర్య బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల (మిగతా 2లో)


## విలేఖరులు కావలెను

జిల్లా వ్యాప్తంగా ఈ క్రింది ఏరియా వారీగా విలేఖరులు కావలెను

**కామారెడ్డి జిల్లా**

• కామారెడ్డి రూరల్ • కామారెడ్డి టౌన్ • దోమకొండ • రామారెడ్డి, • సదాశినగర్
• తాడ్వాయి • గాంధారి • రామారెడ్డి • నిజంసాగర్, • పిట్లం • పెద్దకోడాప్గల్
• నసరులాబాద్ • బాన్సువాడ, • బాన్సువాడ టౌన్ • జుక్కల్ • మద్నూర్

అర్హతలు: 1. జర్నలిజంపై ఆసక్తి,
2. సమకాలిన పరిస్థితులపై అవగాహన, 3. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

సూర్య www.suryaa.com

ఆసక్తి గలవారు సంప్రదించగలరు

సెల్: 98499 24826, 94929 83400

# స్థానిక ఎన్నికలపై యువత దృష్టి

*(మొదటి పేజీ తరువాయి)*

స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి తమ సత్తా ఏమిటో నిరూపించుకోవాలని ఉత్సాహంగా ఉన్నారు. వారు తమకు నచ్చిన పార్టీ నుంచి టికెట్ కోసం ఎదురుచూస్తున్నారు. అయితే, ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత యువతకు ఆశించిన గుర్తింపు లభిస్తుందా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

**సీనియర్లతో పోటీ %-% యువతకు అవకాశం దొరకదా?**

గ్రామ స్థాయిలో సీనియర్ రాజకీయ నాయకుల ప్రాభవం ఎక్కువగా ఉండటంతో యువతకు టికెట్ దక్కే అవకాశాలు తక్కువగా ఉండొచ్చనే అనుమానం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా మాజీ ప్రజా ప్రతినిధులు మళ్లీ పోటీ చేసేందుకు ముందుకొస్తుండటంతో, యువత ఆశలకు అడ్డుకట్ట పడే అవకాశం ఉంది.

**రెబల్ అభ్యర్థులుగా యువత**

కొన్ని గ్రామాల్లో, యువతకు అవకాశాలు లేకపోతే, వారు రెబల్ అభ్యర్థులుగా బరిలోకి దిగేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇదే జరిగితే ఆయా పార్టీ అధికారిక అభ్యర్థుల గెలుపుపై ప్రభావం పడే అవకాశముంది. ఒక్కోసారి, యువ రెబల్ అభ్యర్థులు గెలిస్తే ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు.ఎన్నికల్లో యువత శక్తి యువత ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలతో పాటు సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు కూడా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉంది. ఈసారి జరగబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ వంటి ప్రధాన పార్టీలు యువతకు ఎంత ప్రాధాన్యం ఇస్తాయనేదే హాట్ టాపిక్‌గా మారింది.స్థానిక ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత యువతకు ఏ పార్టీ ఎక్కువ అవకాశాలు కల్పిస్తుందనేది తేలనుంది..

# బాల్కొండ సీ.హెచ్.సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

*(మొదటి పేజీ తరువాయి)*

నమ్మకాన్ని పెంపొందించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. మంగళవారం ఆయన బాల్కొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో పని చేయాలని హితవు పలికారు. రిసెప్షన్ సెంటర్, ఇన్ పేషంట్, ఫిమేల్, జనరల్ వార్డులు, ల్యాబ్, తదితర విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది గురించి ఆరా తీశారు. ప్రతి రోజు ఎంత మంది పేషంట్లు వస్తున్నారు, స్థానికంగానే కాన్పులు చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని వైద్యులకు సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. వైద్యులు, అందుబాటులో ఉండి రోగులకు సేవలందిస్తుండడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.

**మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ లో మధ్యాహ్న భోజనం తనిఖీ**

అంతకుముందు కలెక్టర్ బాల్కొండలోని బాలికల మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను కిచెన్, డైనింగ్ హాల్ లను పరిశీలించి సదుపాయాలను గమనించారు. బాలికల కోసం వండిన అన్నం, పప్పు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. బియ్యం నిల్వలు, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. భోజనం ఎలా ఉంటుందని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. తాజా కూరగాయలు వినియోగించాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. పాఠశాలలో కొత్తగా టాయిలెట్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, స్థానిక అధికారులు ఉన్నారు.

# ఎన్నికల నియమావళికి అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

*(మొదటి పేజీ తరువాయి)*

ఆకళింపు చేసుకోవాలని, ఎన్నికల సంఘం ద్వారా అందించబడిన హ్యాండ్ బుక్ (కర దీపిక) ను చదువుకుని ఈ.సీ మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు స్థానాల కోసం పోటీ చేసే అభ్యర్థులు ప్రత్యేకంగా కొత్త బ్యాంకు ఖాతాను తెరవాల్సి ఉంటుందని, ఈ ఖాతా ద్వారానే ఎన్నికల కార్యకలాపాలకు సంబంధించిన లావాదేవీలు జరుపాలని ఈ.సీ నిర్దేశించినందున నామినేషన్ పత్రాల కోసం వచ్చే అభ్యర్థులకు ఈ విషయాన్ని తెలియజేయాలన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేసుకుని, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను ఈ.సీ మార్గదర్శకాలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు తమ స్వీయ పర్యవేక్షణలో నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా, వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని, ఓటరు జాబితాలోని అభ్యర్థి పేరును అక్షరక్రమం కోసం పరిగణలోకి తీసుకోవాలన్నారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామపత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు. వెంటదివెంట డైలీ రిపోర్టును పంపించాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన మీదట బ్యాలెట్ పత్రాన్ని జాగ్రత్తగా రూపొందించాలని, పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన గుర్తులతో పాటు "నోటా" సింబల్ ను కూడా తప్పనిసరిగా చేర్చాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి ఆక్షేపణలు తావులేకుండా పూర్తి పారదర్శకంగా ఎన్నికలను నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని, జిల్లాకు మంచి పేరు తేవాలని హితవు పలికారు. ఈ శిక్షణ తరగతుల్లో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రాజు, ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, డీఎల్పీఓ ఏ.శివకృష్ణ, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు పాల్గొన్నారు.

# కారు అమ్మకం పేరుతో సైబర్ మోసం..

## - ఆర్మీ ఉద్యోగి పేరుతో బురిడీ..

**సూర్య- నవీపేట్:**

సాంకేతిక పరిజ్ఞానం ఎంత అందుబాటులోకి వచ్చిందో అంతకంటే ఎక్కువ మోసాలు జరుగుతున్నాయి. సైబర్ మోసాలపై పోలీసులు ఎన్ని చైతన్య కార్యక్రమాలు నిర్వహించిన రోజు ఏదో ఒక చోట సైబర్ నేరగాళ్ల ఉచ్చులో జనం చిక్కుతూ నే ఉన్నారు. తాజాగా మండలంలో గల శాఖాపూర్ గ్రామానికి చెందిన కాద మారుతి (36)కి ఈనెల 25న మధ్యాహ్నం ఫేస్బుక్ యాప్ లో ఆల్టో కార్ అమ్మకానికి కలదు అని నోటిఫికేషన్ రావడంతో దాన్ని క్లిక్ చేసిన వెంటనే 6000654312 నెంబర్ నుండి మారుతికి కాల్ చేసి నేను ఆర్మీ లో ఉద్యోగం చేస్తానని నా ఆల్టో కార్ అమ్మకానికి కలదని ఆర్మీ ఫొటోస్ తో పాటు ఐడి కార్డును షేర్ చేయడంతో నమ్మిన మారుతి కారు బుకింగ్ కొరకు అతను పంపిన స్కానర్ కు ఫోన్ పే ద్వారా అదే రోజు 2 వేల రూపాయలను పంపినాడు. ఈనెల 26న కారు ట్రాన్స్ పోర్ట్ కొరకు 18 వేల తో పాటు మరో 2 వేలు రూపాయలను ఈనెల 27న 20 వేలు ఫోన్ పే ద్వారా పంపినాడు. ఇలా మొత్తం 42 వేల రూపాయలను ఫోన్ పే ద్వారా పంపినాడు . ఇంకా డబ్బులు పంపాలని లేదంటే నీకు కారు రాదని తెలపడంతో మోసపోయానని గ్రహించిన మారుతి 1930 నంబర్ కు కాల్ చేయగా ఏసికే 23701250006861 ద్వారా సైబర్ క్రైమ్ పోలీసులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇట్టి విషయమై పోలీసులను ఆశ్రయించగా ఎస్సై వినయ్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# వైరస్ ప్రభావంతో చికెన్ కొనేందుకు భయపడుతున్న ప్రజలు

*(మొదటి పేజీ తరువాయి)*

గుడ్లు తినేందుకు వెనకాడుతున్నారు. మొన్నటి వరకు చైనా వైరస్, ఇప్పుడు మరొక వైరస్ సంచలాన్ని సృష్టిస్తుంది. జిల్లాలో రోజుకు 16 వేల నుండి 18 వేల వరకు టీకాలు వేసిన చనిపోతున్నాయని కోళ్ల ఫారం యాజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనితో దివాళా తీస్తున్న చికెన్ సెంటర్లు లాబో దిబో మంటున్న ఒనర్లు. తొందరగా ప్రభుత్వం స్పందించి. కోళ్లకు ఏలాంటి టీకాలు ఇచ్చి కోళ్లను రక్షించు కోవాలో పశు సంవర్ధక శాఖ తెలుపాలని కోళ్ల ఫారం యజమానులు తెలియచేస్తున్నారు.

# క్రమ శిక్షణను నేర్పే ఘనత ఆర్ఎస్ఎస్ దే

*(మొదటి పేజీ తరువాయి)*

స్వస్థలమైనటువంటి స్మృతి మందిర నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. రామాలయంలో పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఒక వ్యక్తికి శక్తిగా మారాలంటే క్రమశిక్షణను నేర్పే ఘనత కేవలం ఆర్ఎస్ఎస్ కు దక్కుతుందన్నారు. ఆర్ఎస్ఎస్ లో క్రమశిక్షణతో కూడినటువంటి నైపుణ్యాలతో పాటు, దేశ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి. తాను కూడా ఆర్ఎస్ఎస్ కార్యకర్త నుండి నేడు గవర్నర్ గా ఎదగడానికి కారణం క్రమశిక్షణతో కూడిన శిక్షణ పొందడంతోనే జరిగిందన్నారు. ఆయన జన్మస్థలంలో స్మృతి మందిర నిర్మాణంలో విద్య, వైద్యం, యువకులకు శిక్షణ, ఉపాధి కల్పించడం కొరకు చేపడుతున్న కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగ్యస్వాములు కావాలన్నారు. భారతదేశాన్ని ప్రపంచ దేశాలు గుర్తించే విధంగా అహర్నిశలు కృషి చేస్తున్నటువంటి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టే కార్యక్రమంలో దేశ యువత తో పాటు, దేశ ప్రజలు కూడా భాగ్యస్వాములు కావాలన్నారు. కందకుర్తి పర్యాటక కేంద్ర ఏర్పాటుకు కృషి చేస్తానని, స్మృతి మందిర నిర్మాణానికి కూడా స్వచ్ఛంద సంస్థలతో పాటు, ఆర్ఎస్ఎస్ తో పాటు, ప్రభుత్వాల సాయ సహకారాలతో నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ బిజెపి నాయకులు వడ్డీ మోహన్ రెడ్డి, కేశవ సమితి అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ఆర్ఎస్ఎస్ ప్రముఖులు మల్లికార్జున్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఇందురు ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచార కర్తలు వాసు జి, శివకుమార్, కందకుర్తి కంద ప్రచార గోవింద్, బిజెపి మండల అధ్యక్షుడు గోపికృష్ణ,ఆర్ఎస్ఎస్ సంఘ కర్తలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వర్క్ ఫ్రం హోం పేరుతో లూటీ..

## - కొత్త రకం స్కాం కు తెరలేపిన సైబర్ నేరగాళ్లు...

**సూర్య- నవీపేట్**



సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు తెర తీశారు. మండలంలోని ఫకేనగర్ గ్రామానికి చెందిన మహమ్మద్ సోహెల్ (23)కు వర్క్ ఫ్రం హోం మెసేజ్ తో 2 లక్షల 15 వేల రూపాయలు బురిడీ కొట్టించిన ఘటన మండలంలో వెలుగు చూసింది. ఎస్సై వినయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఫకేనగర్ గ్రామానికి చెందిన మహమ్మద్ సోహెల్ (23)కు10 జులై 2024 రోజున అన్య సామీరా ప్రొఫైల్ తో టెలిగ్రామ్ యాప్ నుండి వర్క్ ఫ్రం హోం మెసేజ్ రావడంతో వారు పంపిన లింకును సోహెల్ ఫాలో అయ్యాడు కొంత సొమ్మును డిపాజిట్ చేస్తే ఎక్కువ లాభం వస్తుందనే ఆశ చూపడంతో 12 జులై 2024 నాడు 1వేయి రూపాయలు పంపగా సోహెల్ అకౌంట్ లో 1500ల రూపాయలు సైబర్ నేరగాళ్లు జమ చేసినారు. దీంతో ఆశ పెరిగిన సోహెల్ 14 జులై 2024 నాడు 5 వేలు పంపగా ఆతని అకౌంట్ లో 7 500 జమ చేసినారు. 10 ఆగస్టు 2024 నాడు 15 వేలు పంపగా సోహెల్ అకౌంట్ లో 21 వేలు జమ చేసినారు. 11 డిసెంబర్ 2024 రోజు 25 వేలు పంపగా సోహెల్ అకౌంట్ లో 40 వేలు జమ చేశారు. 30 డిసెంబర్ 2024 రోజున 15 వేలు మరియు ఒకటి 1 జనవరి 2025 రోజున 50 వేల రూపాయలను పంపిన తర్వాత అకౌంట్ ఫ్రీజ్ అయిందని నమ్మబలికి 29 జనవరి 2025 నాడు 60 వేలు అదే రోజు మళ్ళీ 40 వేల రూపాయలతో కలిగి వారు తెలిపిన యూపీఐ బ్యాంక్ అకౌంట్ లో మొత్తం 2లక్షల 15 వేల రూపాయలను జమ చేశాడు. మోసపోయానని తెలుసుకున్న సోహెల్ 1930 నెంబర్ కు కాల్ చేయగా వెంటనే స్పందించిన సైబర్ క్రైమ్ వారు ఏసికే నం 33701250004095 ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఇట్టి విషయమై మహమ్మద్ సోహెల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు.

# వేసవికాలం దృష్ట్యా విద్యుత్ సామర్థ్యం పెంచాం

## - వినియోగదారులకు మేరుగైన విద్యుత్ అందిస్తాం - ఎస్ ఈ శ్రావణ్ కుమార్

**సూర్య కామారెడ్డి**

రోజు రోజుకు ఎండలు విపరీతంగా పెరగడంతో విద్యుత్ డిమాండ్ కూడా క్రమేపి పెరుగుతున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా వేసవి కాల ముందస్తు కార్య చరణ చర్యలు చేపట్టామని కామారెడ్డి సర్కిల్ విద్యుత్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఎన్. శ్రావణ్ కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 10న 15998 మెగా వాట్ల గరిష్ట డిమాండ్ నమోదు అయ్యిందని తెలిపారు. సర్కిల్ పరిధిలో ఈ నెలలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 07-02-2025 రోజున 6.453 మిలియన్ యూనిట్లు నమోదు అయ్యిందని, రాబోయే మూడు నెలల్లో కూడా గణనీయంగా విద్యుత్ డిమాండ్ పెరిగే అంచనాల ప్రకారం గత మూడు నెలల నుండి వేసవి కాల ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని అందుకు అనుగుణంగా సరిపడా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇందులో భాగంగా 17 కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశామని, 52 ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం కూడా పెంచామని, సబ్ స్టేషన్లో 05 పవర్ ట్రాన్స్ఫార్మర్లను నెలకొల్పామని, పవర్ ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం కూడా పెంచామని వివరించారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలోగాని, మెయింటెనెన్స్ సమయంలో గాని, ఇతర కారణాల చేత గాని ఒక లైన్ లో లేదా సబ్ స్టేషన్ లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిన/నిలుపవలసిన సమయంలో ఆయా లైను లేదా సబ్ స్టేషన్ పరిధిలోగల విద్యుత్ వినియోగదారులకు ప్రత్యామ్నాయ లైను (ఇంటర్ లింకు లైన్) ద్వారా విద్యుత్ సరఫరా చేసేందుకు కొత్తగా 02 ఇంటర్ లింకింగ్ లైన్లను ఏర్పాటు చేశామని తెలిపారు. అవసరం మేరకు కొత్త ఫీడర్లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఫిబ్రవరి చివరి కల్లా మిగతా పనులను పూర్తి చేస్తామని వివరించారు. పూర్తిగా వేసవికి సన్నద్ధం అయ్యామని ఎటువంటి అంతరాలు లేకుండా మెరుగైన విద్యుత్ సరఫరా చేస్తామని స్పష్టం చేశారు. ముందస్తుగా వేసవి కార్యచరణ సిద్ధం చేసుకోవడం వలన ఇదంతా సాధ్యమైందని తెలిపారు కార్యక్రమంలో డిఈ, ఏఈలు పాల్గొన్నారు.



# ఈ 14న సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ జట్ల ఎంపిక

**సూర్య ఇందూరు**

34వ సబ్ జూనియర్ బాలుర బాలికల ఇంటర్ డిస్టిక్ కబడ్డీ ఛాంపియన్ షిప్ ఈనెల 20 నుండి 23 వరకు వికారాబాద్ లో జరిగే కబడ్డీ పోటీలకు నిజామాబాద్ జిల్లా కబడ్డీ బాల బాలికల జట్లను టోర్నమెంట్ కం సెలక్షన్ ద్వారా ఈనెల 14 శుక్రవారము నాడు జెడ్ పి హెచ్ ఎస్ మాణిక్ బండర్ పాఠశాల మైదానంలో నిర్వహించబడును అని నిజాంబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఏ. లింగయ్య, గంగాధర్ రెడ్డి తెలిపారు. క్రీడాకారుల యొక్క బరువు బాల బాలికల 55 కిలోల లోపల ఉండవలెను. డేట్ అఫ్ బర్త్ 01.04.2009 తర్వాత జన్మించిన వారై ఉండవలెను. 16 సంవత్సరాలు మించకుండా ఉండవలెను. వారి యొక్క ఆధార్ కార్డు మరియు ఎస్ఎస్సి మెమో,డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్లు తప్పకుండా తీసుకురావలెను. ఈ యొక్క టోర్నమెంటు లో ప్రతిభా గల క్రీడాకారులను ఎంపిక చేసి ఐదు రోజులపాటు శిక్షణ శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ టోర్నమెంట్లో పాల్గొనే క్రీడాకా రులు ఉదయం 10 గంటలకు రిపోర్ట్ చేయాలి అని ఈ టోర్నమెంట్ యొక్క ఆర్గనైజర్ సెక్రెటరీ స్థానిక పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాధర్ తెలిపారు. గమనిక ఈ క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు భోజన వసతి కలదు. పోటీలో పాల్గొనే జట్ల పేర్లను ఈనెల 13 తేదీ సాయంత్రం ఐదు గంటల లోపల ఈ క్రింది మొబైల్ ద్వారా నమోదు చేసుకోగలరు, మరియు అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు టీంతో కాకుండా వ్యక్తిగతంగా వచ్చిన ప్లేయర్స్‌కు ఎంపికలు నిర్వహించబడును. ఇతర వివరాలకు ఈ టోర్నమెంట్ యొక్క ఆర్గనైజర్ గంగాధర్ వ్యాయామ ఉపాధ్యాయున్ని సంప్రదించగలరు. 9010894517, 9618088086.



# గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మారెడ్డి తండలో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాంరెడ్డి, మంగళవారం తిమ్మారెడ్డి తండలో ప్రజలతో సమస్యల గూర్చి చర్చించారు. ఈ సందర్భంగా తిమ్మారెడ్డి తండా వాసులు మాట్లాడుతూ తండాలో ప్రధాన సమస్య అయినటువంటి డ్రైనేజీ సమస్య, సెంట్రల్ లైటింగ్, జిపి బిల్డింగ్, సిసి రోడ్డు వంటి సమస్యలున్నాయని తెలిపారు. దాంతో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి,మాట్లాడుతూ త్వరలో ఎమ్మెల్యే మదన్మోహన్ రావు దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని అభివృద్ధి పథకాలను అందించే



విధంగా చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణతో పాటు తిమ్మారెడ్డి తండా మాజీ సర్పంచ్ సంతోష్ నాయక్, తండా నాయకుడు రాములు నూనాయక్, మాజీ జడ్పీటీసీ సామేల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ బోండ్ల సాయిలు, వెల్లుట్ల సంతోష్ కుమార్, మన్య నాయక్, శంకర్ నాయక్, లాల్య నాయక్, గంగారాం, కిషన్, తుకారం, రవి నాయక్, చందర్, పీర్యా నాయక్, చత్య నాయక్, రవి, చందర్, రవి నాయక్, అంబ్రియా నాయక్, మోహన్ నాయక్, షేర్య నాయక్ ఉన్నారు.



# పెద్దమల్లారెడ్డిలో ఉపాధ్యాయులకు శిక్షణ

**సూర్య- బిక్కనూర్**




మండలంలోని పెద్ద మల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం బిబిపేట్, దోమకొండ, బిక్కనూర్ మండలాలలో విధులు నిర్వహిస్తున్న ఆంగ్ల, జీవశాస్త్ర ఉపాధ్యా యులకు ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానల్ మరియు బోధన మేనేజ్మెంట్ సిస్టంపై శిక్షణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యా వనరుల అధికారి రాజగంగారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ సబ్జెక్టులపై పట్టు సాధించి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి శ్రీనాథ్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు ప్రసన్న దేవి, సెక్రటరీ అనిల్ కుమార్, మమత, జోష్ణ ప్రియా, సి ఆర్ పి ఈశ్వర్, ఆయా మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా రేణుక దేవి కళ్యాణం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ 49వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం నేత్రపర్వంగా కొనసాగింది. ఈ సందర్భంగా పట్టణ గౌడ సంఘ సభ్యులు ఉత్సవమూర్తులను పట్టణ పుర వీధుల గుండా డప్పు చప్పుల మధ్య భక్తి శ్రద్ధలతో ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చాల మధ్య కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి పట్టణం నుండే కాకుండా వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించుకున్నారు. అనంతరం గౌడ సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణ కార్యక్రమంలో గౌడ సంఘ అధ్యక్షుడు సిద్ధ గౌడ్ దంపతులు, గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# అమ్మ ఒడిని సద్వినియోగం చేసుకోవాలి

## - వైద్యురాలు హిమబిందు

**సూర్య, లింగంపేట్**



అమ్మ ఒడి ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని లింగంపేట్ ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హిమబిందు అన్నారు. ఆమె మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు,అనారోగ్యంతో వచ్చిన మహిళలకు ఆరోగ్య,రక్త పరీక్షలు చేశారు. రక్తహీనతతో బాధపడుతున్న వారికి ఐరన్ శుక్రోజ్ ఇతర మందులు అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రతి మంగళవారం ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఫరిదా, యాదగిరి,ఏఎన్ఎంలు బాగ్య,రాజమణి, చంద్రకళ,రాజేశ్వరి,ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు వైద్య పరీక్షలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అమ్మ ఒడి కార్యక్రమంలో భాగంగా మంగళవారం గర్భిణీలకు వైద్యారోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ మండల వైద్యురా లు దివ్య గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గర్భిణీలకు క్రమం తప్పకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు, గర్భిణీలు 100% ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీ అయ్యేవిధంగా వైద్య ఆరోగ్య సిబ్బంది కృషి చేస్తు న్నట్లు, ఆరోగ్య సిబ్బందికి గర్భిణీలు వారి తల్లిదండ్రులు సహకరించాల న్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజమణి, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

# మండలంలో 29 వేల 845 మంది ఓటర్లు

**సూర్య రెంజల్**



మండలంలో 29,845 మంది ఓటర్లను జాబితాను పొందు పరచడం జరిగిందని మండల అభివృద్ధి అధికారి వెంకటేష్ జాదవ్ తెలిపారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఓటర్ జాబితాను ప్రదర్శించారు. మండలంలో 11 ఎంపీటీసీ స్థానాలకుగాను 29,845 మంది ఓటర్లు ఉండగా, అందులో 14296 పురుషుల ఓట్లు, 15,548 మహిళల ఓటర్లుగా నమోదు కావడం జరిగిందని తెలిపారు. రెంజల్ ఒకటి-రెండు, నీలా ఒకటి-రెండు, దూపల్లి 1, కళ్య పూర్ 1, తాడిబిలోలీ 1, సాటపూర్ 1, బోర్గం 1, కందకుర్తి 1, వీరన్న గుట్ట 1గా ఎంపిటిసి స్థానాలు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రఫీ అహ్మద్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పేకాట ఆడుతున్న వ్యక్తులపై స్థానిక ఎస్సై దాడి

**సూర్య కమ్మర్‌పల్లి**



నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండల కేంద్ర శివారులో పేకాట ఆడుతున్న వ్యక్తులపై ఎస్సై మరియు సిబ్బందితో కలిసి దాడి చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై జి.అనిల్ రెడ్డి మాట్లాడుతూ పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను సమాచారం మేరకు పట్టుకొని వారి దగ్గర నుండి రూ.30,630 నగదు, ఏడు సెల్ ఫోన్స్ మరియు నాలుగు బైకులు స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేయడం జరిగిందని మరియు ఏ ఊరిలో అయినా ఎంతటి వారైనా పేకాట ఆడినట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలపడం జరిగింది. ఈ యొక్క పేకాట దాడి కార్యక్రమంలో ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బంది కూడా పాల్గొనడం జరిగింది.

# మైనారిటీ గురుకుల విద్యార్థి జిల్లా స్థాయిలో ప్రతిభ

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండల మైనారిటీ గురుకుల విద్యార్థి రాహుల్ జిల్లాస్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో మొదటి బహుమతి సాధించినట్లు ప్రిన్సిపల్ పి వెంకట రాములు తెలిపారు. మంగళవారం కామారెడ్డి జిల్లా స్ఫూర్తి డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ప్రథమ బహుమతి పొందిన రాహుల్ ను డీఈఓ రాజు అభినందించి ప్రశాంశ పత్రం అందజేశారు. రాహుల్ రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ వెంకటరాములు తెలిపారు. విద్యార్థి రాహుల్‌ను అధ్యాపకులు పలువురు అభినందించారు.

# నిబంధనలకు అనుగుణంగా గ్రామపంచాయతీ ఎన్నికలు

## - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్




**సూర్య కామారెడ్డి**

గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను ఎలక్షన్ కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళ వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం ఎల్లారెడ్డి, మధ్యాహ్నం బాన్సువాడ రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు పంచాయతీ ఎన్నికల మొదటి దశ నిర్వహణ తీరుతెన్నులపై అవగాహన కల్పించేందుకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చట్టబద్ధతతో కూడిన ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాల్సి ఉంటుందని, ఎన్నికల నియమ నిబంధనల మేరకు స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహిం చడం సాధ్యమవుతుందని అన్నారు. శిక్షణ తరగతుల్లో వివరించిన ప్రతీ అంశాలను శ్రద్ధగా విని అర్థం చేసుకోవాలని, ఎన్నికల సంఘం ద్వారా సరఫరా చేయబడిన హ్యాండ్ బుక్ ను తప్పనిసరిగా చదువుకుని ఎన్నికల మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు నిర్వహించాలని అన్నారు . ఏమైనా సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేసుకుని, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించాలని సూచించారు. నామినేషన్లు, స్క్రూటినీ, అప్పీలు వంటివాటికోసం సమయ పాలనను పక్కాగా పాటించాలని తెలిపారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షరమాల క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని, ఓటరు జాబితాలోని అభ్యర్థి పేరును అక్షరక్రమం కోసం పరిగణలోకి తీసుకోవాలన్నారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామపత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు. వెంటదివెంట రోజువారీ రిపోర్టును పంపించాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. ఎలాంటి ఆక్షేపణలు తావులేకుండా పూర్తి పారదర్శకంగా ఎన్నికలను నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని తెలిపారు. ఈ శిక్షణ తరగతుల్లో ఆర్డీఓ ప్రభాకర్, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా విద్యా శాఖాధికారి రాజు, మాస్టర్ ట్రైనర్స్ నాగరాజు, సురేందర్, శ్రీనివాస్ లు, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు పాల్గొన్నారు.

# 'ఆపద మిత్ర' వాలంటీర్లకు వరద సహాయక చర్యలపై అవగాహన

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

అనుకోని రీతిలో విపత్తులు సంభవించిన సమయా ల్లో తక్షణమే స్పందిస్తూ ప్రజలకు అండ గా నిలువాలనే సంకల్పంతో ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ అందిస్తుండగా, వరద సహాయక చర్యలపై ప్రయోగాత్మకంగా అవగా హన కల్పించారు. ఎన్డీఆర్ఎఫ్ సూచనల మేరకు కలెక్టరేట్ లోని విపత్తుల విభాగం ఆధ్వర్యంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ఎంపిక చేసిన సుమారు 300 మంది కమ్యూనిటీ వాలంటీర్లకు ఇరవై రోజుల పాటు 'ఆపద మిత్ర' కార్యక్రమం పేరిట శిక్షణను కొనసాగిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా మంగళవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ పర్యవేక్షణలో జిల్లా కేంద్రంలోని రఘునాథ చెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద వరదలు సంభవించిన సమయాల్లో సహాయక చర్యలు చేపట్టాల్సిన తీరు గురించి క్షేత్రస్థాయిలో ప్రయోగాత్మక పద్ధతుల ద్వారా సంబంధిత శాఖల అధికారులు తెలియజేశారు. లైఫ్ బోట్ లు అందుబాటులో ఉంటే వాటిని ఎలా



వినియోగించాలి, లైఫ్ జాకెట్లు ఇతర పరికరాల సహాయంతో ప్రాణ నష్టాన్ని నివారిస్తూ వరద విపత్తు బారి నుండి ప్రజలను ఎలా కాపాడాలి అనే అంశాలను ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రకృతిపరంగా, మానవ తప్పిదాల వల్ల విపత్తులు సంభవించిన సందర్భాల్లో ఆపదమిత్ర కార్యకర్తలు తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలన్నారు. విపత్తుల సమయాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఆస్తి, ప్రాణ నష్టాన్ని ఎలా నివారించాలి తదితర అంశాలపై ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో పాటు అగ్నిమాపక తదితర శాఖల ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ వరకు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ ఎంతో కీలకమైనదని, అన్ని అంశాలను శ్రద్ధగా ఆకళింపు చేసుకోవాలని, అవసరమైన సమయాలలో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని వాలంటీర్లకు సూచించారు. ప్రకృతి వైపరీత్యాలను నిలువరించడం సాధ్యం కానప్పటికీ, అవి సంభవించిన సమయాలలో తక్షణమే స్పందించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే చాలావరకు ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించవచ్చని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వరదల్లో చిక్కుకున్న వారిని ఎలా కాపాడాలి అనే అంశాలను అగ్నిమాపక శాఖ అధికారులు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది మాక్ డ్రిల్ ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు. బుధవారం సైతం ఈ శిక్షణా కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి టి.పరమేశ్వర్, కలెక్టరేట్ లోని విపత్తుల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ సమక్షంలో జీ.పీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మంగళవారం పోలింగ్ సిబ్బంది మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సమక్షంలో నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీ.సీ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ రెవెన్యూ డివిజన్లలోని ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. జిల్లాలోని 545 గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని 6064 ప్రిసైడింగ్ అధికారులు, 8160 మంది ఓ.పీ.ఓ ల ర్యాండమైజేషన్ జరిపారు. మాస్టర్ ట్రైనర్స్ చే వీరికి పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులను ఆదేశించారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ అంకిత్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, డీపీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చ్ 2 న హైద్రా బాద్ ధర్నా చౌక్ వద్ద యుపిఎస్ పై యుద్ధభేరి..!

**- జిల్లా అధ్యక్షుడు కుంట ఎల్లారెడ్డి.**

**సూర్య ఎల్లారెడ్డి**

టీఎస్పీఎస్సీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లాధ్యక్షులు కుంట ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన యుపిఎస్ విధానానికి వ్యతిరేకంగా గోడ పత్రికలను ఎల్లారెడ్డి బాలికల పాఠశాల లో ఆవిష్కరించారు అనంతరం జిల్లా అధ్యక్షుడు కుంట ఎల్లారెడ్డి మాట్లాడుతూ మార్చ్ 2 ,2025 రోజున హైదరాబాద్ ధర్నా చౌక్ లో యుద్ధభేరి కార్యక్రమం గురించి మాట్లాడారు కుంట ఎల్లారెడ్డి మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం తెస్తున్న యుపిఎస్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు, ఇప్పటి కె రెండు రాష్ట్రాలు మహారాష్ట్ర,ఒడిశా ఎప్రిల్ 1 , 2025 నుండి అమలు చెయ్యడానికి ఒప్పుకున్నాయి . మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సిపిఎస్ ను రద్దు చేసి , ఓ పి ఎస్ ను ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టి హామీ ఇచ్చారు. ప్రభుత్వం, సిపిఎస్ రద్దు చేసి , ఓ పి ఎస్ ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు . మేము,ఓ పి ఎస్ వచ్చేవరకు మా ఉద్యమాలను ఇంకా ఉధృతం చేస్తామన్నారు. మార్చ్ 2న పెద్దఎత్తున ఉద్యోగ సంఘాలు, ఉపాద్యాయులు పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు షాకిర్, మండల అధ్యక్షుడు నాగరాజు,కార్యదర్శి కానిరం, అనిల్,తదితరులు పాల్గొన్నారు.



## అర్బన్ ఎమ్మెల్యే ఇంట్లో తేనీటి విందు ఆరగించిన గవర్నర్ ఇంద్రసేన రెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా నేడు నిజామాబాదు అర్బన్ నియోజకవర్గనికి విచ్చేసిన త్రిపుర గవర్నర్ ఎన్ ఇంద్రసేన రెడ్డి కి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తన స్వగృహంలో తేనీటి విందు ఏర్పాటు చేయడం జరిగింది. అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గారు జిల్లా ప్రముఖులతో కలిసి గవర్నర్ కి బొకే, శాలువాతొ ఘనంగా సత్కారించి స్వాగతం పలకడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మి నారాయణ,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు, పోతంకర్ లక్ష్మి నారాయణ, న్యాలం రాజు, బీజేపీ,మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు,బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ మంగళగౌరీ సమేత మరకత మహాలింగేశ్వర స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ట

**సూర్య కామారెడ్డి**



శ్రీ మంగళ గౌరీ సమేత మరకత మహాలింగేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవంలో కామారెడ్డి పట్టణంలోని దేవనపల్లి గాయత్రి నగర్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి తోపాటు బాసర దేవస్థానానికి చెందిన శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామివారి అనుగ్రహ ప్రవచనాలను భక్తులకు చేశారు. సోమవారం రోజున సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ప్రవచనాల కార్యక్రమాలు జోరుగా సాగాయి. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఆయాచితం కృష్ణమోహన శర్మ ఆలయ అర్చకులు నరసింహా రావు ఆలయ కమిటీ అధ్యక్షులు నంగునూరు కిరణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి గోపు వెంకటేశం కోశాధికారి దూల బసవ గౌడ్ సహాయ కార్యదర్శి అనిల్ కుమార్ సలహాదారులు బ్రహ్మచారి వెంకట్రావు సభ్యులు మల్లేశం రాజు అంజా గౌడ్ చింత ప్రవీణ్ కుమార్ రవి సంజయ్ కుమార్ కృష్ణ గౌడ్ రాధాకృష్ణ శ్రీకాంత్ శ్రీధర్ పోచయ్య పాలగౌడ్ నవీన్ కుమార్ చంద్రమూర్తి ఎల్లయ్య ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ను కలిసిన జిల్లా మాజీ గ్రంథాలయ ఛైర్మెన్ సంపత్ గౌడ్

**సూర్య,లింగంపేట్**



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ను లింగంపేట్ మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన కామారెడ్డి జిల్లా మాజీ గ్రంథాలయ ఛైర్మెన్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసారు.మంగళవారం హైదారాబాద్ లోని కేటీఆర్ నివాసంలో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జనార్దన్ గౌడ్ ఆధ్వర్యంలో ఆయనను కలిసి బొకెను అందజేశారు.ఎల్లారెడ్డి నియోజకవర్గంలో పార్టీ స్థితిగతులపై చర్చించారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారికి సూచించారు.వీరివెంట నాగిరెడ్డి పేట్ మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి,గాంధారి ఏఎంసి మాజీ ఛైర్మన్ సత్యం రావ్,లింగంపేట్ మండల బిఆర్ఎస్ నాయకులు అశోక్ రెడ్డి, తదితరులున్నారు.

## నేటి నుండి భగీరథ నీళ్లు సరఫర

**సూర్య,లింగంపేట్**



నేటి నుండి మిషన్ భగీరథ నీళ్లు సరఫర అవుతాయని మిషన్ భగీరథ సూపర్వైజర్ రమేష్ తెలిపారు. లింగంపేట్ మండల కేంద్రంలోని జీవదాన్ ఆసుపత్రి ముందర మంగళవారం మిషన్ భగీరథ పైప్లైన్ మరమ్మతులు చేసారు.శనివారం కట్టెల లోడుతో వెళ్తున్న లారీని డ్రైవర్ నిర్లక్ష్యంగా రివర్స్ తీసుకొవడంతో మిషన్ భగీరథ ఎయిర్ పైప్ పగిలి పోయింది.దాంతో 30 గ్రామాలకు నాలుగు రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు వెళ్లలేదు. స్పందించిన మిషన్ భగీరథ అధికారులు జీవదాన్ ఆస్పత్రి ముందర పైప్ లైన్ మరమ్మతులు చేయించారు.దాంతో మండలం లోని 30 గ్రాములకు యధావిధిగా భగీరథని నీళ్లు వస్తాయన్నారు.